ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 37
సంచిక : 38
పేజీలు : 3
మంగళవారం, సెప్టెంబర్ 23, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## తమ్ముడి చేతిలో అన్న హతం

**టీ మీడియా,సెప్టెంబర్22,ములుగు బ్యూరో**



:ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామంలో ఘోర సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం గొంది సాంబశివరావు వయసు(30) గత రెండు నెలలు గా తన తండ్రి ద్వారా సంక్రమించిన భూమి విషయం లో పట్టాలు అయినప్పటికీ తన వాటాకి వచ్చిన భూమిని అమ్ముకోవడానికి అన్న అడ్డుపడుతున్నాడనే విషయంలో గత రెండు నెలలు గా గొంది మాధవరావు కి సాంబశివరావు కి మధ్య ఘర్షణ జరుగుతోంది. ఈ ఘర్షణలో కోపోద్రిక్తుడైన ఇదే విషయంలో సాంబశివరావు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో మృతుడు ఇంటి వద్ద ఉండగా గొంది సాంబశివరావు అక్కడికి వచ్చి మృతుడితో మరల భూమి విషయంలో గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. కోపోద్రిక్తుడు అయిన సాంబశివరావు

మిగతా 3లో




# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క - అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**టీ మీడియా ,సెప్టెంబర్22,ముదిగొండ:**

ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని, ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి

మిగతా 3లో



## సమ్మక్క సారలమ్మలను మంత్రి సీతక్క

### -ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపరిశీలన



**టీ మీడియా ,సెప్టెంబర్22,ములుగు బ్యూరో:** ములుగు జిల్లా సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ , ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి దర్శించుకున్న మంత్రి సీతక్క మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయంను సందర్శించనున్న నేపద్యంలో చేపట్టుతున్న పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశించారు మేడారం జాతరలో శాశ్వత నిర్మాణాలు పనులను రేవంత్ రెడ్డి పరిశీలిస్తారని మేడారం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేస్తారని.. అనంతరం అభివృద్ధి పనులు వేగవంతమవుతాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ



2లో



### దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

3లో

# ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని ఆగ్రహం




### పోలీసులపై రాళ్లు రువ్వి కార్మికులు

### -పాలకీడు డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

**టీ మీడియా ,సెప్టెంబర్22,సూర్యాపేట:** జిల్లా పాలకవీడు డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నిన్న వారాంతపు సెలవు రోజున వినోద్ (45) అనే కార్మికుడు అస్వస్థతకు లోనయ్యాడు. తక్షణమే అతడిని సెమెంట్ పరిశ్రమలోని ఆసుపత్రికి తోటి కార్మికులు

మిగతా 3లో





# దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**టి మీడియా, సెప్టెంబర్ 22,పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల పరిధిలోని మొండికుంట రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం దుర్గామాతను ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, నవరాత్రులలో అమ్మవారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా మొదటిరోజుబాలాత్రిపురసుందరిదేవిరూపినిగాభక్తులకుదర్శనమిచ్చారనితెలిపారు.ప్రజలందరూఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ఉండాలని గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు శుభారంభం

**టీ మీడియా ,సెప్టెంబర్22,కారేపల్లి(సింగరేణి):**ఖమ్మం జిల్లా కారేపల్లి గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర విశ్వేశ్వర సీతారామాంజనేయ దేవాలయం వద్ద దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రథమ రోజైన సోమవారం, విగ్రహ దాత తోకల లింగయ్యబిసుభద్ర దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకుల సాన్నిధ్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి మహా మంగళ హారతి నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదం పొందారు.అమ్మవారిని శైలపుత్రి రూపంలో అలంకరించగా, భక్తులు



పూలతో, కర్పూరా హారతులతో ఆరాధన చేసి తమ కోరికలు తీర్చమని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తజనసంచారంతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో ఎర్ర ప్రవీణ్, రమేష్, వైభవ్ మనియార్, ఎర్ర శీను, లావణ్య, కుసుమ, వందన తదితరులు పాల్గొన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో కారేపల్లి గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.

# హామీలను అమలు చేయాలి

**టీ మీడియా ,సెప్టెంబర్22, టేకులపల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఏరియా కార్యదర్శి డి. ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం టేకులపల్లిలో షఫీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పట్టణం, పల్లె అనే తేడా లేకుండా ఆటో కార్మికులు, ప్రయాణికులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12000రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. లేని యెడల ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఆటో యూనియన్ మండల నాయకులు సురేష్, సుధీర్, బాలాజీ, కన్నయ్య, పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



**టీ మీడియా సెప్టెంబర్ 22 కామేపల్లి:**
మండలంలో పాలు గ్రామాలలో ఘనంగా దేవి నవరాత్రిఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో మహిళలు ఉయ్యాల పాటలతో మారుమోగాయి. రంగురంగుల పూలను పేర్చి రాగయుక్తమైన పాటలకు లయబద్ధంగా తాళం వేస్తూ మహిళలు ఆడి పాడారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పండుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు.ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు.అయితే బతుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్నిరకాల పూలు మాత్రం ఉంటాయి.అందులో తంగేడు పువ్వు,గునుగు పువ్వు,సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు.అయితే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంపల్సరీ ఉంటుంది.ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా,చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజేశారు

**అమ్మవారికి నైవేద్యంగా**

పితృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు.ఈ రోజున చాలా మంది తమ పెద్దలను,పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారు.ఈ బతుకమ్మ రోజున గౌరీ దేవి కి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు.ఈ నైవేద్యంలో నువ్వులు,బియ్యం పిండి, నూకలు కలిపి,తులసి ఆకులు,వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు. బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసాదాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు.బానోతు శ్రీను.భూక్య నాగేంద్రబాబు. తురక రవి.డేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్.బానోతు అచ్చమ్మ. గొడుగు రమేష్.బి వీర నాగులు బానోతు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగ

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా ,సెప్టెంబర్22,పాల్వంచ :**జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ముందుగానే లైటింగ్, సౌండ్ సిస్టమ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు, చర్యలు చేపట్టాలని, రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. శుభ్రత, భద్రత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# రామన్నగూడెం భూ సమస్య పరిష్కరించాలి

**- ఆదివాసి నాయకులు డిమాండ్**

**-ఆదివాసీ రైతుల ఆత్మ గౌరవ నిరవధిక నిరాహార దీక్ష**

**- మా పట్టా భూములను మాకు అప్పగించే వరకు దీక్ష ను విరమించేది:**

**- ఆదివాసీ నాయకులు**



**టీ మీడియా ,సెప్టెంబర్22, పాల్వంచ**

రామన్నగూడెం భూ సమస్యలను పరిష్కరించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామలో ఉన్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ సోమవారం పాల్వంచలోని జిల్లా కలేక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ లో రామన్నగూడెం గ్రామ పంచాయతీ ఆదివాసీ ప్రజలు "రామన్నగూడెం గ్రామ ఆదివాసీ రైతుల ఆత్మ గౌరవ నిరవధిక నిరాహార దీక్ష నుచేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రామన్నగూడెం గ్రామపంచాయతీ లో ఉన్న ప్రధానమైన సమస్య భూ సమస్య. భూ సమస్య ను పరిష్కారించి, మా పట్టా భూములను మాకు అప్పగించే వరకు ఈ దీక్షను విరమించేది లేదని హెచ్చరించారు. రెవిన్యూ సర్వే నంబర్ 30, 36, 39 ఇళ్లలో ఉన్న ఆదివాసీల పట్టా భూములను రెవిన్యూ అటవీ శాఖ మధ్య జైన్ సర్వే నిర్వహించి ఆ భూములను ఆదివాసి రైతులకు అప్పగించారన్నారు. రామన్నగూడెం గ్రామ ఆదివాసీ రైతులను ఇబ్బందులు గురిచేస్తున్న అటవీశాఖ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమము లో ఆదివాసీ నాయకులు మడకం నాగేశ్వరరావు, మడకం స్వరూప,మాడి సీతారాముడు,కోర్స శ్రీను, మడకం కన్నారావు, మడకం ముత్యాలరావు, మొడియం రమాదేవి, నారం రాజకుమారి, కోర్స వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
## స్థానిక బిల్డింగ్ వర్కర్స్‌తోనే నిర్మించాలి : సీఐటీయు

**టీ మీడియా ,సెప్టెంబర్22, ఇల్లందు**

స్థానిక పెట్రోల్ బంక్ బిల్డింగ్ అడా పై బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ మండల అధ్యక్షులు తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ను నిర్వీర్యం చేసేందుకు నడుం బిగించిందనీ అందుకే జీ ఓ 12ను తెచ్చి వెల్ఫర్ బోర్డు లో క్లైముల కోసం ప్రయివేటు ఇన్స్యూరెన్స్ లకు అప్పగించి 346 కోట్లు ఇచ్చిందని ప్రభుత్వమే ఇన్స్యూరెన్స్ ను నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు తిరిగి వెల్ఫర్ బోర్డు లో జమ చేయాలని, సిఎస్‌సి సంస్థ ద్వారా నిర్వహించే హెల్త్ టెస్టు లను రద్దు చేయాలని కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములకు వెంటనే నిధులు విడుదల చేయాలని, జీఓ 12 ను సవరించి వెల్ఫర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహమూద్ సత్యనారాయణ కోరి, ఎడ్ల రమేష్, యాకుబ్ పాషా, సాయిలు, అడ్డా కార్మికులు పాల్గొన్నారు.



## పీఏసీఎస్‌ను అభివృద్ధి చేద్దాం : డీసీసీబీ డైరెక్టర్ పుల్లారావు

**టీ మీడియా ,సెప్టెంబర్22, అశ్వారావుపేట**

దివాలా దశలో ఉన్న అశ్వారావుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని పురోభివృద్ధిలో పెట్టడానికి ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, రెగ్యులర్ సీఈఓను నియమించాలని పాలకవర్గం తీర్మానించింది. పలు అవినీతి ఆరోపణలు నేపథ్యంలో జిల్లా కో ఆపరేటివ్ ఉన్నతాధికారుల విచారణలో ఉద్యోగం నుండి ఉద్వాసనకు గురైన సీఈఓ విజయ బాబు స్థానంలో తాత్కాలిక సీఈఓ నియామకంపై పాక్స్ అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం సమావేశం అయిన పాలక వర్గం అజెండా అంశం కంటే ఇతర వ్యవహారాలపై నే చర్చించారు. ఒక దశలో సమావేశానికి హాజరైన డీసీసీబీ డైరెక్టర్ పుల్లారావు కార్యాలయం సహాయ సిబ్బందిని తంతాను అంటూ గదమాయించారు. గతంలో జరిగిన అక్రమాల్లో ప్రస్తుత ఆఫీస్ అసిస్టెంట్ హిమగిరి కూడా బాధ్యుడే నని, అటువంటి వ్యక్తికి అదనపు బాధ్యతలు ఎలా ఇస్తారంటూ పలువురు సభ్యులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా అక్రమాలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో నిర్ధారణ కావటం, బాధ్యులుగా కార్యదర్శి విజయ బాబు ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయటం పూర్తి స్థాయి విచారణ, దుర్వినియోగ మైన నిధులు రికవరీ పై చర్చించారు.రుణ వసూళ్ల,కొత్త రుణాలు, రుణాల పెంపు, సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలను సమీక్షించారు. నూతన కార్యదర్శి నియామకం అయ్యే వరకు ఆఫీస్ అసిస్టెంట్ హిమగిరి కి అదనపు బాధ్యతలు అప్పగించాలని చివరిగా నిర్ణయించారు. డీసీసీబీ స్థానిక బ్రాంచ్ సూపర్వైజర్ సుందర్, డైరెక్టర్ లు బత్తిన పార్థసారథి, గొడవర్తి వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి వెంకటేశ్వరరావు, అల్లూరి వెంకట రామారావు, తెల్లమేకల కన్నయ్య, పెన్నాడ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



# కోతులు,వీధి కుక్కల బెడద నివారించండి

**టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ**

**టీ మీడియా ,సెప్టెంబర్22, ఇల్లందు**

పట్టణంలో ఎటు చుసిన ఉదయం కోతులు, రాత్రి పూట వీధి కుక్కలతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని తక్షణం నివారించే చర్యలు చేపట్టాలని టిడిపి బృందం ఆద్వర్యంలో టీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ కమిషనర్ శ్రీకాంత్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోతులు విపరీతంగా ఇళ్లలోకి వచ్చేసి ప్రజల పై దాడులు చేస్తున్నాయని ముఖ్యంగా మహిళాలు ఇంట్లో, ఇంటి బయట వారి పనులు చేసుకోలేని పరిస్థితి ఉంది కోతులు వారిపై యాగపడి దాడి చేస్తున్నాయి. అలాగే కుక్కలు ఇంట్లోకి వచ్చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. విధుల్లో ఎటు చుసిన 15,20 వీధి కుక్కలు ఉంటున్నాయి అని, కుక్కల లాల జలం వల్ల రబిస్ వ్యధి వచ్చే ప్రమాదం ఉంది పై గా వీధి కుక్కలు చాలా చోట్ల చిన్న పిల్లల పై దాడి చేస్తున్నా సంఘటన మనం చూస్తున్నాం వీధి కుక్కలు రోడ్డుల పై వచ్చేసి పాదాచారులను కూడా దాడి చేస్తున్నాయి కావున వీధి కుక్కలు, కూతుల బెండదా నుండి ప్రజలకు విముక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నాము, లేదంటే తర్వాత జరిగే వాటికీ పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నుండి తమరిని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. అలాగే పట్టణంలోని ఆడపడుచులు ఆడుతున్న బతుకమ్మ స్థలాలలో ఇల్లందు మున్సిపాలిటీ నుండి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యకరమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలమాలు బాలకృష్ణ,దేశవత్ శ్రీహరి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**టి మీడియా,సెప్టెంబర్ 22, ఖమ్మం :** వైరా నియోజకవర్గ వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అశ్వీయుజ శుక్ల ప్రతిపద మొదలుకొని నవమి వరకు తొమ్మిది రాత్రులను నవరాత్రులుగా వ్యవహరిస్తారు. ఏడాది పొడవున వచ్చే నవరాత్రి ఉత్సవాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రత్యేకంగా మహిళలు భావిస్తారు. ఆశ్వయుజ పాడ్యమి నుంచి ప్రారంభమయ్యే దేవినవరాత్రి ఉత్సవాలు విజయదశమి వరకు జరుగుతాయి. హిందూ సంప్రదాయంలో శక్తి స్వరూపిణి అయిన పార్వతీ అవతారాలలో నవదుర్గ అవతారాలను ముఖ్యమైనవిగా భావిస్తారు. ఆ తల్లి బ్రహ్మ, విష్ణు, శివ అంశలతో మహాసరస్వతి, మహాలక్ష్మి, మహంకాళిగా అవతరించినట్లు పురాణకథ చెబుతున్నది. ప్రతీ అవతారం నుంచి మరొక రెండు రూపాలు వెలువడి మొత్తం తొమ్మిది రూపాలలో నవ దుర్గలుగా భావిస్తారు. మహిళలు, పురుషులు ఈ తొమ్మిది రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు, నియమనిబంధనలు పాటిస్తూ అమ్మవారిని కొలుస్తారు.

**ముస్తాబైన దుర్గామాత మండపాలు,**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని కారేపల్లి, జూలూరుపాడు, వైరా, ఏన్కూర్, కొణిజర్ల మండలాలలో గల పలు గ్రామాలలో నిర్వాహకులు మండపాలను ప్రత్యేక అలంకరణతో ముస్తాబు చేశారు. పలు ప్రాంతాల్లో అష్టాదశ శక్తిపీఠాలను పూజకోసం ఏర్పాటు చేశారు. భక్తులు ఆకర్షించేలా దేవీ మండపాలను అలంకరించారు.

**ఉత్సవాలకు సిద్ధమైన దేవీ ఆలయాలు**

వైరా నియోజకవర్గ వ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాల కోసం దేవీ ఆలయాలు సిద్ధమయ్యాయి. అమ్మవారిని రోజుకో రూపంలో దర్శించడానికి వీలుగా అలంకరణలతో ఆలయ పూజారులు తగిన ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక ప్రకారం చేసుకున్నారు. నైవేద్యం, చీరలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఆలయ కమిటీలు తగిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కారేపల్లి మండలంలోని కోట మైసమ్మ తల్లి, కాళికామాత, పెద్దమ్మ తల్లి ఆలయాలతో సహా మిగతా మండలాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు జరుపుటకు కమిటీలు ఏర్పాట్లు చేశాయి.

**విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి,**

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత



విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని కారేపల్లి సీఐ తిరుపతిరెడ్డి సూచించారు. నిర్వాహకులు పలు నియమాలను పాటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. విగ్రహ ఏర్పాటుకు ప్రజల వద్ద నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేయరాదన్నారు. దుర్గామాత విగ్రహ మండపాల సందర్శనకు వచ్చే మహిళలు, యువతులపై ఈవ్‌టీజింగ్ జరగకుండ చూసుకోవాలన్నారు. లౌడ్‌స్పీకర్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. డీజేలు పూర్తిగా నిషేధించామని తెలిపారు. మైక్ పర్మీషన్ కోసం సంబంధిత పరిధిలో గల ఏసీపీ స్థాయి అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టీ మీడియా ,సెప్టెంబర్22,ఖమ్మం:**ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని, అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.

ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ తనకు రేషన్ షాపులలో ఏదైనా డీలర్ షిప్ ఇప్పించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన రత్నకుమారి, పుష్ప, భద్రమ్మ తమకు సర్వే నెంబర్ 1123 లో భూ పంపిణీ పథకం క్రింద కేటాయించిన భూమికి ఇతరులు బాటను కబ్జా చేశారని, ఆ బాటను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామ రైతులు తాము పండించిన పెసర్ల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మార్కెటింగ్ అధికారికి రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తమ్ముడి చేతిలో అన్న హతం

ఇనుప గడ్డ పారతో మాధవరావు తల పైన కొట్టగా తలకు బలమైన గాయం అయి మెదడు బయటకు వచ్చి రక్త స్రావంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుని చెల్లి కోరం నిర్మల పోలీస్ స్టేషన్కి వెళ్లి పిర్యాదు ఇవ్వడం జరిగింది. తన చెల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతి రావు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## పోలీసుల నిర్బంధం ఆపాలి

**టీ మీడియా ,సెప్టెంబర్22,ఇల్లందు**

ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలీవేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్ ల నిరవధిక సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరింది. ప్రజాస్వామ్య బద్దంగా టెంట్ వేసుకొని నిరసన చేయడానికి పోలీసులు తీవ్ర నిర్బంధం విధిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. అయినప్పటికి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక ఐటీడీఏ, ఏటీడీడబ్ల్యూఓ కార్యాలయం నుండి నుండి జేకే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ, సభ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జేఏసీ నేత సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి జేఏసి నేత పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లకు ఇస్తున్న 26700/వేతనం 11700కు తగ్గించారని, ఇది పాతపద్ధతి లో కొనసాగించాలని,కార్మికులను పర్మినెంట్ చేయాలని టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఔట్ సోర్సింగ్ వర్కర్లకు 15600 వేతనం ఇవ్వాలని 10నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల సమ్మె మరింత ఉధృతం చేస్తామని జేఏసీ, సీఐటీయూ అల్టిమేటం ఇల్లందు లోని అన్ని గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ నిరవదిక సమ్మె లో ఉన్నాయి. ఉద్దేశించి సీఐటీయూ జిల్లా నేత తాళ్లూరి కృష్ణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్‌తో వెట్టి చాకిరీ చేయిస్తున్నదని అన్నారు.

## ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని ఆగ్రహం

తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి మిర్యాలగూడ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

**పోలీసులపై కర్రలతో దాడి**

**అప్పటికే కార్మికుడు మృతి చెందినట్లు** డాక్టర్లు ధ్రువీకరించారు. దీంతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ యూపీ, బిహార్ కార్మికులు ఆందోళనకు దిగారు. డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ధర్నాకు దిగారు. ఈ క్రమంలో ఘటనాస్థలం వద్దకు వచ్చిన పోలీసులపైనా కార్మికులు దాడికి దిగారు. ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లను పరుగెత్తించి కర్రలతో దాడి చేశారు.

**ఆందోళన విరమించేదిలేదు**

దీంతో బిహార్ కార్మికుల దాడిలో ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు అయ్యాయి. పోలీసుల వాహనంపై రాళ్లు విసిరారు. పరిశ్రమ ఆఫీస్ అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. 200 మందికి పైగా యూపీ, బిహార్ కార్మికులు ఉండటంతో సిబ్బంది చేతులు ఎత్తేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేసే వరకు ధర్నా కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేదిలేదని తేల్చి చెప్పారు.ఒకరిద్దరు వస్తే పరిహారం గురించి మాట్లాడతాం : అయితే, ఇక్కడి పరిస్థితిని ఎస్సై తన పైఅధికారులకు సమాచారం ఇవ్వడంతో పెద్ద సంఖ్యలో పోలీసులు చేరుకొని కార్మికులను చెదరగొట్టారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోకి వచ్చింది. కార్మికులు ఒకరిద్దరు వస్తే పరిహారం గురించి మాట్లాడతామని కంపెనీ యాజమాన్యం అంటోంది.

### ప్రజల జీవన ప్రమాణాలు

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.